మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

గురువారం 11 జూలై 2024 పేజీలు 8

# మఖ్తల్‌కు మున్సిఫ్ కోర్టు మంజూరు

## - జీవో కాపీ అందుకున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మఖ్తల్ మేజర్ న్యూస్ :** పట్టణానికి ఎట్టకేలకు కోర్టు మంజూరైంది. బుధవారం సెక్రటేరియట్ లో న్యాయ శాఖ నుంచి మున్సిఫ్ కోర్టు ఏర్పాటు కు సంబంధించిన జీవో కాపీని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అందుకున్నారు. మఖ్తల్ పట్టణంలో మున్సిఫ్ కోర్టు ఏర్పాటు కానుండగా... ఫస్ట్ క్లాస్ సివిల్ జడ్జి పోస్టును సైతం మంజూరు చేస్తూ జీవో విడుదల చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మఖ్తల్ పట్టణంలో కోర్టు ఏర్పాటుకు మార్గం సుగమం కావడంతో మఖ్తల్ వ్యాప్తంగా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



## సీజనల్ వ్యాధులపై

# ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి

## - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** వాతావరణ మార్పుల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున,సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధ వారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రాష్ట్ర మలేరియా, ఫైలేరియా అదనపు డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్ తో కలిసి సమావేశం నిర్వహించారు. సీజనల్ వ్యాధులపై కంట్రోల్ రూం ఏర్పాటు, సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యల్లో భాగంగా జిల్లా స్థాయిలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా సీజనల్ వ్యాధులు సోకితే, సెల్ నెంబర్లు: 98667-56825, కు ఫోన్ చేసి కంట్రోల్ రూం కు సమాచారం అందించాలని సూచించారు. కంట్రోల్ రూంకు సమాచారం తెలుపవచ్చని అన్నారు. సాధారణంగా వర్షాకాలంలో మలేరియా, చికున్ గున్యా, అతిసారం, విషజ్వరాలు వంటివి ప్రబలేందుకు ఆస్కారం ఉన్నందున, ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన సమాచారం కంట్రోల్ రూంకు అందిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన వైద్య బృందాలు స్పందించి చర్యలు తీసుకునేలా సన్నద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వైద్య ఆరోగ్యశాఖ మిగతా అన్ని శాఖలతో సమన్వయం ఏర్పరచాలని, ముఖ్యంగా పంచాయతీరాజ్, రూరల్ వాటర్ సప్లై, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఫిషరీస్, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, విద్యాశాఖ డిఆర్డిఏ, మున్సిపల్, పబ్లిక్ రిలేషన్ లాంటి శాఖలతో కోఆర్డినేషన్ కలిగి జిల్లాలో సీజనల్ వ్యాధులు ముఖ్యంగా మలేరియా, డెంగీ, చికన్ గున్యా లాంటివి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ, ప్రజలందరికీ విస్తృతంగా గ్రామస్థాయి నుండి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఏఎన్ఎం ఆశ వర్కర్లు డ్రై డే సందర్భంగా ప్రజలకు ఎలాంటి అవగాహన కల్పిస్తున్నారు, పరిసరాలు ఎలా ఉన్నాయి అనే విషయాలను తాను గ్రామాల పరిశీలించిన సందర్భంగా ఇంటి యజమానులను అడిగి తెలుసుకుంటానని ఆయన తెలిపారు. ప్రతి మున్సిపాలిటీ గ్రామపంచాయతీ పరిధిలో పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ నీటి నిల్వలను తొలగించి పైపులైను లీకేజీలకు మరమ్మతులు చేయించి శుభ్రమైన తాగునీటిని సరఫరా చేయాలని తాగునీటి వనరులను క్లోరినేషన్ చేయాలని సూచించారు. పాఠశాలలో, కళాశాలల్లో అన్నింటిలో అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా వసతిగృహాలు, గురుకులాలు రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి వారానికి రెండుసార్లు సందర్శించి విద్యార్థులందరినీ ఆరోగ్యపరీక్షలు చేసి చికిత్సలు అందించాలని సూచించారు.. చిన్నారులు డయేరియాకు గురికాకుండా ఆరు శాఖలతో సమన్వయ పరచుకుని తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ లాల్, జిల్లా ఎమినైజేషన్ అధికారి డాక్టర్ రవి కుమార్, డీఐఓ డి ఆర్ డి ఓ , డిడబ్ల్యుఓ విద్యాశాఖ అధికారి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వనపర్తి నియోజకవర్గంలో

# బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.8.77 కోట్లు మంజూరు

## - గత ప్రభుత్వంలో ముందుకు సాగని బీటీ రోడ్ల నిర్మాణ పనులు
## - వెంటనే ప్రారంభించి నాణ్యతగా పూర్తి చేయాలి - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో బీటీ రోడ్ల నిర్మాణానికి రూ. 8.77 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. గత ప్రభుత్వంలో నాయకులు బీటీ రోడ్ల నిర్మాణాన్ని పూర్తిగా విస్మరించారని రోడ్ల నిర్మాణానికి మంజూరైన నిధులను ఇతర మార్గాలకు దారి మళ్లించారని , కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామీణ రోడ్ల పరిస్థితిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకు వివరించి , నిధులను మంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. వనపర్తి మండల పరిధిలోని చెరువు ముందరి తండా నుంచి పెద్ద తండా వరకు బీటి రోడ్డు నిర్మాణానికి రెండు రూ.2.40 కోట్లు, పెబ్బేరు మండల పరిధిలోని కంచిరావుపల్లి గ్రామం నుంచి కంచిరావుపల్లి తండా వరకు బీటి రోడ్డు నిర్మాణానికి రూ.2 కోట్లు, ఖిల్లా గణపురం మండల పరిధిలోని కర్నే తండా నుంచి మేది బావి తండా వరకు బీటి రోడ్డు నిర్మాణానికి రూ. 3 కోట్లు, వనపర్తి మండలం పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి చినగుంటపల్లి తండా వరకు బీడీ రోడ్డు నిర్మాణానికి రూ. 1.37 కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ పనులకు సంబంధించి త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని , గత ప్రభుత్వంలో రోడ్ల మంజూరుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా నిధులు వాడుకున్నారే తప్పా రోడ్లు మంజూరు చేయలేదని అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే నిధులను కేటాయించి రోడ్లను మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే కి ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు



## అప్రెంటిషిప్ మేలాకు సన్నద్ధం కావాలి

### - డీఐఈఓ - ఒకేషనల్ సిబ్బందికి సన్నాహక సమావేశం

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఇంటర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో బుధవారం “అప్రెంటిషిప్ మేలా సన్నాహక సమావేశం” నిర్వహించినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా. శ్రీధర్ సుమన్ తెలిపారు. రాష్ట్ర ఇంటర్ బోర్డు, ఒకేషనల్ విభాగం వారి ఆదేశాల మేరకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కు చెందిన కళాశాలల ఒకేషనల్ సిబ్బంది, ప్రిన్సిపాళ్లు, జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఐఈఓ మాట్లాడుతూ, ఒకేషనల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులు వివిధ పరిశ్రమలు, హాస్పిటళ్లు, సంస్థల ఉద్యోగాల్లో చేరడానికి ఇదొక మంచి అవకాశం అని అన్నారు. ఈ అప్రెంటిషిప్ మేలాను ప్రతీ ఒక్క ఒకేషనల్

మిగతా 2లో



## డయాలసిస్ మిషన్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో డయాలసిస్ సెంటర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రెండు డయాలసిస్ మిషన్లను గద్వాల ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణమోహన్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ మురళీ, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, వేణు గోపాల్, జమ్మిచేడు సతీష్ , రైజ్వాన్, రామయ్య, సాయి శ్యామ్ రెడ్డి, కురుమన్న, గోవిందు, ధర్మానాయుడు, గంట రమేష్ ,పుట్ట విజయ్, నల్లారెడ్డి, విరేష్, దేవన్న, మన్యం, రామాంజనేయులు, మొయినుద్దీన్, ఎంకే ప్రవీణ్, దౌలన్న నాయకులు కార్యకర్తలు, హాస్పిటల్ సూపరిండెంట్ నవీన్ క్రాంతి, డాక్టర్లు, డయాలసిస్ సూపర్వైజర్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
గురువారం
11 జూలై 2024

## ఆప్రెంటిషిప్ మేలాకు సన్నద్ధం కావాలి

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని, కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు తగు సర్వేలు నిర్వహించి ఎక్కువ మంది విద్యార్థులకు ఉపాధి అవకాశాలు పెంపొందేలా కృషి చేయాలని అన్నారు. ఒకేషనల్ లెక్చరర్లు బోధనతో పాటు ఉపాధి అవకాశాల పై దృష్టి సారించాలని సూచించారు. ఒకేషనల్ జూ. కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ మరియు సీనియర్ లెక్చరర్ నందూరి శ్రీనివాస్ అప్రెంటిషిప్ మేలాకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు సుదర్శన్, రాధ ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు మరియు కార్యాలయ సిబ్బంది సాధిక్, అలీ తదితరులు పాల్గొన్నారు.

## దోమల బెడదకై ప్రత్యేక చర్యలు తీసుకున్న గ్రామపంచాయతీ సిబ్బంది



**ధన్వాడ మేజర్ న్యూస్ :** దోమల అధికంగా వ్యాపించడంతో, డింగు మలేరియా జ్వరాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఎంపీడీవో సాయి ప్రకాష్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావ్ ప్రత్యేక దృష్టి పెట్టి వీధి వీధిలో దోమ నివారణ పొగను యంత్రం ఏర్పాటు చేసి ప్రజలు రోగాల బారిన పడకుండా చేస్తున్నారు ఇట్టి కార్యక్రమంలో కార్బర్ భాను, గ్రామపంచాయతీ సిబ్బంది సద్దాం, రాజు, లక్షమన్న, గడ్డం బాలయ్య కోటకొండ నర్సిములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎగ్జామ్స్,కోర్సు ఫీజ్ లను తగించాలని ధర్నా



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** పాలమూరు యూనివర్సిటీ లో నాలుగవ సెమిస్టరు ఎగ్జామ్ ఫీజ్ తగ్గించాలని బుధవారం పాలమూరు యూనివర్సిటీ గేటు ముందు విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఇష్టను సారంగా పెంచుతున్నారని విద్యార్థులు అన్నారు. కోర్సు ఫీజ్ కూడా ప్రతి విద్యార్థి కి భారంగా అవుతుందని ప్రతి పేద విద్యార్థి కట్టుకోలేని విదంగా వున్నామని పాలమూరు యూనివర్సిటీ మెయిన్ గేట్ దగ్గర ధర్నా కు దిగారు. పియు ఓఎస్డీటువిసి మధుసుదన్ రెడ్డి వచ్చి కోర్స్ ఫీజ్ తగించడానికి గవర్నమెంట్ దృష్టికి తీసుకొని పోతామని విద్యార్థులకు హామీ ఇచ్చారని తెలిపారు. ధర్నా కార్యక్రమంలో స్టూడెంట్ లీడర్ రూప్ సింగ్ బి ఎస్ ఎం, భరత్ బి ఆర్ ఎస్వీ హరి, బాలరాజ్, శివ, ఏడ్వార్డ్, మౌనిక, శ్రావణి, ప్రియాంక విద్యార్థులు వినతి పత్రం ఇస్తూ ధర్నా లొ పాల్గొన్నారు.

## రైతు భరోసాపై ఈనెల 12న అభిప్రాయ సేకరణ

### - హాజరు కానున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

### పలువురు మంత్రులు, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు

**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతు భరోసా పథకం అమలుపై ఈనెల 12న వనపర్తి జిల్లా కేంద్రంలోని ఐడివోసి కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో కలిపి క్యాబినెట్ కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. శుక్రవారం ఉదయం పదిన్నర గంటల నుంచి మధ్యాహ్నాం ఒకటిన్నర గంటల వరకు ఈ సమావేశం ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రెవెన్యూ, హౌజింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటి కమ్యూనికేషన్ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యులు మల్లురవి, డీకే అరుణ, ఉమ్మడిజిల్లాలోనిశాసనసభ్యులు,ఐదుజిల్లాల కలెక్టర్లు, వ్యవసాయశాఖఅధికారులుహాజరుకానున్నట్లుఎమ్మెల్యేప్రకటనలో పేర్కొన్నారు.

## ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలంటూ తహసిల్దార్‌కి వినతిపత్రం అందజేత

**దేవరకద్ర మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలంటూ అదేవిధంగా కార్మికులు స్కీం వర్కర్ల సమస్యలను కూడా వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలంటూ దేవరకద్ర మండలంలో పనిచేస్తున్నటువంటి ఆశ వర్గాల్లో బుధవారం స్థానిక తహసిల్దార్ శ్రీనివాసులకు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మమ్మల్ని గుర్తించి కనీస వేతనం అంటూ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు నెలకు 18000 రూ.. ప్రభుత్వపరంగా అన్ని సౌకర్యాలను కల్పించాలంటూ వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్ ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల విషయంలో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు

### - బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు %హ%. రామచంద్రారెడ్డి



**అయిజ మేజర్ న్యూస్ :** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో జూన్ 21వ తేదీన దేవరకద్ర నూతన డిగ్రీ కళాశాల మంజూరు కావటం జరిగింది అదేవిధంగా జులై 9వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గమైన కొడంగల్ నియోజకవర్గానికి రెండు డిగ్రీ కాలేజీలు మంజూరు చేశారు కొడంగల్ పట్టణంలో మహిళా డిగ్రీ కళాశాల, అదే నియోజకవర్గంలో మద్దూరు మండల కేంద్రంలో నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. మరి మన దగ్గర ఉన్నటువంటి నాయకులు అనగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ –ఇక్కడ ఎమ్మెల్యే గా గెలిచిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, ఎం ఎల్ సి గా ఉన్న బి. ఆర్. ఎస్ నాయకులు ఏం చేస్తున్నారు అయిజ పట్టణ మండల మరియు సమీప మండల గ్రామాల్లో అమాయకపు పేద ప్రజల పిల్లలు ఉన్నత విద్యను చదువుకోనివ్వకుండా కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు కావాలని అడ్డుకుంటున్నాయి.ఇక్కడ ప్రజలవి 70 వేల ఓట్లు ఓట్లు కావా? వారి ఓటుకు విలువ లేదా?వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అయిజ పట్టణ మండల ప్రజలు కచ్చితంగా ఈ రెండు పార్టీలకు తగిన బుద్ధి చెప్తారు దేవరకద్ర, కొడంగల్,మద్దూర్ పట్టణాలు అయిజ కంటే జనాభాపరంగా చాలా చిన్నవి.అయిజ పట్టణం కంటే చిన్న పట్టణాలకు డిగ్రీ కాలేజీలు మంజూరు చేస్తే మరి అయిజ పట్టణానికి ఏమైంది? ఇక్కడ ఆరు జూనియర్ కళాశాల లు(1 ప్రభుత్వం1 గురుకులం1%న్స్రఎజ%ంమూడు ప్రైవేట్ కళాశాలలు) ఉన్నాయి. ప్రత్యక్ష కార్యాచరణ:- ఆగస్టు 15 నెలలోపు అయిజ పట్టణానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు ఉత్తర్వులు%డ% విద్యార్థిని విద్యార్థులకు వసతి గృహాలు (పోస్టుమేట్రిక్ హాస్టల్స్) మంజూరు ఉత్తర్వులు రాకపోతే ఆగస్టు 16వ తేదీ నుండి గ్రామ గ్రామాన భారతీయ జనతా పార్టీ పక్షాన ప్రత్యక్ష కార్యాచరణకు, ఆందోళనలకు సిద్ధమవుతామని జోగులాంబ గద్వాల జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఎస్.రామచంద్ర రెడ్డి గారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల పట్టణ అధ్యక్షులు బింగి దొడ్డి గోపాల కృష్ణ, నరసింహ శెట్టి , జిల్లా నాయకులు మేడి కొండ భీమ్ సేన్ రావ్ %ఆదీజ% మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్ , ప్రధాన కార్యదర్శిలు కంపాటి భగత్ రెడ్డి, ప్రదీప్ స్వామి , నాయకులు రఘు, వీరేష్ గౌడు తదితరులు పాల్గొన్నారు .

## ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చిత్రపటానికి లాయర్ల పాలాభిషేకం

### - కోర్టు ఏర్పాటుపై బాణాసంచా కాల్చి సంతోషం వ్యక్తం



**మఖ్తల్ మేజర్‌న్యూస్ :** పట్టణానికి ఎట్టకేలకు కోర్టు ఏర్పాటు అయినట్లు జీవో విడుదల కావడంతో... లాయర్లు సంతోషం వ్యక్తంచేస్తూ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బుధవారం స్థానిక అంబేద్కర్ చౌక్ లో మఖ్తల్ లాయర్లు తొలుత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆ తర్వాత మఖ్తల్ లో కోర్టు ఏర్పాటు కోసం కృషి చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. మఖ్తల్‌లో కోర్టు ఏర్పాటు దశాబ్దాల కల అని, మఖ్తల్ వాసులు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి రుణపడి ఉంటారని తెలిపారు. లాయర్లు దత్తాత్రేయ, సూర్య ప్రకాష్, సురేందర్, రామ్మోహన్, నరేందర్ సాగర్, రంకుల ఆనంద్, రవికుమార్ గౌడ్, భాస్కర్ గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి - సిఐటియు నాయకులు దీప్లా నాయక్



**బాలానగర్ మేజర్‌న్యూస్:** అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, వారు డిమాండ్ చేస్తున్న న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు దీప్లా నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం ఈమెరకు బాలనగర్ మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయా అవరణలో అంగన్వాడీలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తాహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేసి తమ డిమాండ్లను తెలిపినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా దీప్లా నాయక్ మాట్లాడుతూ.. అంగన్వాడిలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో జీవో నెంబర్ 10 అని దానిని వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి టీచర్లకు నెలకు లక్ష రూపాయల వేతనంతో పాటు హెల్పర్లకు 50వేల వేతనం కల్పించాలని కోరారు. కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. అంగన్వాడీలు కోరుతున్న డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని దీప్లా నాయక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్, రాజాపూర్ మండలాలకు చెందిన అంగన్వాడి టీచర్లు హెల్పర్లు తదితరులు ఉన్నారు.

## కార్మికుల డిమాండ్లు పరిష్కరించండి : సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య




**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** %దేశవ్యాప్తంగా జులై 10 కోర్కెల దినోత్సవం సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తహసిల్దార్ రాజు నాయక్ కు వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో గత ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా కార్పొరేట్లకు అనుకూలంగా పనిచేశారు కార్మిక హక్కులు సాధించడానికి డిమాండ్స్ డే పరిష్కారం చేయాలి లేబర్ కోడ్ ను వెంటనే రద్దు చేయాలి కనీస వేతనం 26,000 ఇవ్వాలని 73 షెడ్యూల్ ప్రకారం పరిశ్రమల్లో అసంఘటిత కార్మికులు పనిచేస్తున్న అందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆశ అంగన్వాడి గ్రామపంచాయతీ మధ్యాహ్న భోజనం మిషన్ భగీరథ మీ సేవలో పని చేస్తున్న కార్మికులకు గుర్తింపు కార్డు ఇవ్వాలని ప్రభుత్వ రంగ సంస్థలని ప్రవేట్ పరం చేయకూడదని డిమాండ్ చేశారు గత టిఆర్ఎస్ ప్రభుత్వం లాగానే రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కార్మికులకు పని భారం పెంచి ఇబ్బందులకు గురి చేస్తుందని దాదాపు 6 నెలల నుండి వేతనాలు అందగా కార్మికులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మహబూబాద్ బేగం లీలావతి గ్రామపంచాయతీ సిబ్బంది అచ్చులయ్య జంగయ్య తదితరులు పాల్గొన్నారు

## 12న ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమం



**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్:** స్వచ్ఛత యాక్షన్ ప్లాన్ 2024 -2025లో భాగంగా తెలంగాణ రాష్ట్రం నుంచి పాలమూరు యూనివర్సిటీ కి మాత్రమే స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేశారని ఎన్ఎస్ఎస్ సెల్ కోఆర్డినేటర్ డా కె. ప్రవీణ బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి, మహబూబ్‌నగర్ బస్ స్టాండ్,రైల్వే స్టేషన్,జూనియర్ కాలేజెస్, హాస్పిటల్స్ రద్దీ గల ప్రాంతాలలోస్వచ్ఛత కార్యక్రమం నిర్వహించాలని, ప్రోగ్రాం అధికారులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ని తీసుకొని రావాలని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు స్వచ్ఛత కార్యక్రమం పైన అవగాహన కల్పించాలని , పర్యావరణ పరిశుభ్రత కాపాడాల్సిన బాధ్యత అందరిదని, ప్లాస్టిక్, చెత్త తదితర వ్యర్థ పదార్థాలను పబ్లిక్ ప్లేసెస్ వెయ్యకుండా చెత్తకుండిలను ఉపయోగించుకోవాలనే తదితర అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమానికి 200 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవికుమార్, డాక్టర్ వెంకట రాఘవేందర్ ,డాక్టర్ శివకుమార్ సింగ్, డాక్టర్ ఈశ్వర్ కుమార్ , జ్ఞానేశ్వర్ గాలన్న పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు సంతోష్ అన్నారు. కనీస మౌలిక వసతులు లేకుండా, నిబంధనలు




తుంగలో తొక్కుతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పిడిఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఎంఈఓ బాసు నాయక్ వినతి పత్రం అందజేశారు, సంతోష్ మాట్లాడుతూ కల్వకుర్తి లోని కొన్ని ప్రైవేటు పాఠశాలలో సిబిఎస్ పర్మిషన్ లేకున్నా సిబిఎస్ సిలబస్ ఉందని అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు రక్తం తాగుతున్నారని పేర్కొన్నారు, అదేవిధంగా పాఠ్యపుస్తకాలు, టై, బెల్టులు, యూనిఫామ్ అమ్ముతున్నారని తెలిపారు, కొన్ని పాఠశాలల్లో ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతూ పిల్లల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు, నిబంధన పాటించని ప్రైవేట్ స్కూళ్లపై తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని ఎంఈఓ ను కోరారు.

## కర్నూల్‌రూట్‌లో రద్దు చేసిన బస్సులను పునరుద్ధరించాలి : సిపిఎం మండల కార్యదర్శి మల్లేష్



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట ఆర్టీసీ డిపో నుండి అచ్చంపేట-కర్నూలు ఆర్టిసి బస్సులను ఈ మధ్యకాలంలో డిపో మేనేజర్ రద్దు చేశారని దీనివల్ల అచ్చంపేట,నాగర్ కర్నూల్ పరిసర గ్రామాల ప్రజలు కర్నూలుకు వైద్యం ఇతర పనుల నిమిత్తం వెళ్ళు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఐ మండల కార్యదర్శి మల్లేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అచ్చంపేట డిపో ప్రారంభమైనప్పటి నుంచి ఉదయం 8 గంటల కర్నూలు ప్రజలకు అనుకూలమైన సమయంలో సేవలు అందించింది. 9.50 గంటలకు నుండి నుంచి పుట్టపర్తి సర్వీస్ లో గతంలో రెగ్యులర్ గా నడిచేవని అట్టి సర్వీసులకు పెద్ద మొత్తంలో కలెక్షన్ కూడా వచ్చేదని గత రెండు సంవత్సరాలుగా ఆర్టీసీ అధికారులు ఈ రెండు బస్సులు రద్దు చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం 8 గంటలకు కర్నూల్ వెళ్లే ఆర్టీసీ బస్సుకు అచ్చంపేట నాగర్ కర్నూల్ నుండి నాగర్ కర్నూల్ వనపర్తి పెబ్బేర్ గద్వాలలో పనిచేసే ఉద్యోగులు ప్రతినిత్యం వెళ్లి వచ్చే వారిని అటు ఉద్యోగులు కర్నూలు వెళ్లే బస్సు రద్దు కావడంతో నాన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నిర్వాహన సరిగా లేకపోవడం వల్ల ఈ సర్వీసులను రద్దు చేశారు. పై సర్వీసులను నష్టాల పేరుతో రద్దు చేశారు సంబంధిత ఆర్టీసీ అధికారులు స్పందించి కర్నూల్ పుట్టపర్తి బస్సు నుండి యధావిధిగా నడిపించి ప్రజలకు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ స్పందించి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సు నడిచేటట్టుగా చూడాలని అయన ఎమ్మెల్యేను ను కోరారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభించిన మాజీ ఎంపీపీ జయప్రకాష్

**వెల్దండ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీ అంకమోనికుంట గ్రామంలో ఓర్సు నరసింహ. ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను మాజీ



ఎంపీపీ జయప్రకాష్. మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రిటన్ కట్ చేసి వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు శుద్ధ నీటిని అందించడం అభినందనీయమన్నారు. యువత ఉపాధి అవకాశాలను గుర్తిస్తూ వారికి తోచిన రంగాలలో ఆర్థికంగా స్థిరపడేటట్లుగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు. నాయకులు పాల్గొన్నారు

## మృతి చెందిన కుటుంబ సభ్యులకు జేకే ట్రస్ట్ ఆర్థిక సహాయం

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యముతో మరణించిన వడ్డే వెంకటమ్మ,దేవని నర్సమ్మ కు చావు ఖర్చుల నిమిత్తము జెకె ట్రస్ట్ ఆధ్వర్యంలో 5000 రూపా



యల చొప్పున ఆర్థిక సహాయము చేశారు.ఈ కార్యక్రమంలో జెకె ట్రస్ట్ డైరెక్టర్ సుధాకర్ చారి పుట్టి ఆంజనేయులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలి

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు, సిఐటియు జిల్లా నాయకులు బండపల్లి శివరాములు పేర్కొన్నారు. బుధవారం దేశవ్యాప్తంగా కార్మికులు చేపట్టిన డిమాండ్స్ డే లో భాగంగా కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాకు హాజరై ఆర్డిఓ శ్రీను నాయక్ కు వినతిపత్రం అందజేశారు, కేంద్ర ప్రభుత్వ పథకాలలో స్కీం వర్కర్లుగా పనిచేస్తున్న అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, ఐకెపి వివోఏలు, పశుమిత్ర, గ్రామపంచాయతీ, మున్సిపల్, భవన నిర్మాణ కార్మికులు, హమాలి తాసిల్దార్ కార్యాలయం నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ధర్నాకు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ అధ్యక్షత వహించారు, అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలను సవరిస్తూ పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. 42 కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్ గా విభజించిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను



ప్రైవేటీకరణ చేస్తుందని, కేంద్ర ప్రభుత్వ పథకాలలో స్కీం వర్కర్లుగా పనిచేస్తున్న అంగన్వాడి ఆశ ఏకేపీ వివో ఏ మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెట్టి చాకిరి చేయించుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు, కనీస వేతనం 26 వేల రూపాయలు పిఎఫ్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు, రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్‌కు రెండు లక్షలు ఆయాకు లక్ష రూపాయలు ఇవ్వాలని జీవో నెంబర్ 10ని రద్దు చేయాలన్నారు, ఆసంఘటిత రంగంలో పనిచేస్తున్న భవన నిర్మాణ హమాలి తదితర రంగాల కార్మికులకు వెల్ఫేర్ బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా సహాయకార్యదర్శి జయమ్మ, అరుణమ్మ, అలివేల, వివో ఏల సంఘం కల్వకుర్తి డివిజన్ అధ్యక్షులు రామస్వామి, అంజయ్య నిర్మాణ కార్మిక సంఘం తాలూకా నాయకులు యాదయ్య రాజు ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లాఉపాధ్యక్షురాలు స్వప్న నాయకురాలు చంద్రకళ, సుమతమ్మ, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు పరశురములు, జనార్ధన్, భాస్కర్, సుమతమ్మ, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## అలంపూర్ అభివృద్ధి సంపత్‌తోనే సాధ్యం : మల్లమ్మ కుంటలకు నిధులు మంజూరు చేసిన ఘనత సీఎందే

**అలంపూర్ మేజర్ న్యూస్:** అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ తోనే సాధ్యమని ఆర్ డి ఎస్ ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ సీతారామిరెడ్డి అన్నారు. బుధవారం రోజు హైదరాబాదులో ని మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ నివాసంలో అల్లంపూర్ నియోజకవర్గం ముఖ్య కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీతారామిరెడ్డి మాట్లాడుతూ మల్లమ్మ కుంట రెండవ దశ పనులు శరవేగంగా పూర్తి చేయాలని మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని



కోరగా తక్షణమే నిధులను మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలిపారు. అల్లంపూర్ నియోజకవర్గం లో రోడ్లు ఆర్డీఎస్ కాల్వ పనులు వివిధ అభివృద్ధి పనులు నిలిచిపోయిన వాటిని పూర్తిస్థాయిలో సమస్యలను పరిష్కరించి వాటికి తగిన నిధులను వెంటనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి నిధులను మంజూరు చేయాలని కోరిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలోనే అల్లంపూర్ నియోజకవర్గం లో అభివృద్ధి బాటలో వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తానని మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కు ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కొరకు మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అహర్నిశలు కృషి చేస్తున్నాడని అన్నారు. మూడు రిజర్వాయర్ల పనులు త్వరలోనే పూర్తి చేయించే బాధ్యత మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ దేనని అన్నారు. గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీ అల్లంపూర్ నియోజకవర్గం అభివృద్ధిని మరిచిందన్నారు .ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తక్షణమే మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అల్లంపూర్ నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టి అభివృద్ధి దిశగా ముందుకు తీసుకు వెళుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంకల నాగేశ్వర్ రెడ్డి చిన్ని బాబు రాజోలి మాజీ జెడ్పిటిసి సుగుణమ్మ మూగన్న జైపాల్ రెడ్డి నగేష్ ఓబులేష్ రాజు రాజకుమార్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో డిమాండ్స్ డే - తహసిల్దార్ కు వినతిపత్రం అందజేత

**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో బుధవారం డిమాండ్స్ డే ( కోరికల దినోత్సవం) నిర్వహించారు. జడ్చర్లలో ధర్నా చేపట్టి స్థానిక తహసిల్దార్ కు వినపత్రం అందజేశారు. సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల పట్టణ కమిటీ అధ్యక్షులు మహేష్, ఉపాధ్యక్షులు కేశవులు, అలివేలు, %ఎ%ఎస్




యాదమ్మ, అంజమ్మ, గిద్ద శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ, బిల్ కలెక్టర్లు రమేష్ గౌడ్, చిట్యాల శ్రీను, మల్లికార్జున్, మణిదీప్, ఫిట్టర్ యాదయ్య, వాటర్ మెన్ చంద్రమౌళి, వెంకటయ్య, ప్రకాష్ , కార్మికులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు విరమించుకోవాలి

**ఐజ మేజర్ న్యూస్ :** కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు విరమించుకోవాలని సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు నాయకుడు హనుమంత్ రెడ్డి అధ్యక్షతన ఐజ మండలము ముందు ఆశ వర్కర్లు ధర్నా చేస్తూ నిరసన తెలిపారు అనంతరం తాసిల్దారు జ్యోతికి వినతి పత్రం సమర్పించారు. జూలై 10న కార్మికుల కోరికల దినోత్సవ సందర్భంగా సిఐటియు పిలుపుమేరకు బుధవారం మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి నిరసన తెలిపి మండల తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పింస్తూ, మీ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసులు చేయాలని ఆమెతో అన్నారు. అనంతరం సిఐటియు నాయకుడు హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా సాధించిన సంస్కరణలు



ప్రైవేటీకరణ విధానాలు వేగవంతంగా అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నదని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి విధానాలని అనుసరిస్తుంది అని మండిపడ్డారు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను తెలంగాణలో కూడా అమలు చేస్తామని పత్రికకు లీకలు ఇస్తున్నది ఇది కార్మిక వర్గానికి ప్రమాదకరమని అన్నారు. కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు.అలాగే ఆశాలకు, కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు నిర్ణయించాలని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు 73వ షెడ్యూల్ పరిశ్రమల జీవో అనుసరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆశ కార్యకర్తల అధ్యక్షురాలు హేమలత,ఆర్ సులోచన, సంతోషమ్మ, ఓబులమ్మ, సుజాత, లక్ష్మి, అరుణ, పార్వతి, మండల కేంద్రంలోని అందరూ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మత్స్యకార దినోత్సవం



**బిజినాపల్లి మేజర్‌న్యూస్:** రాష్ట్ర జనాభాలో అత్యధికంగా ఉన్న ముదిరాజులను బిసిఏ లో చేర్చాలని ఆ దిశగా ముదిరాజులు ఏకతాటిపైకి వచ్చి ప్రభుత్వానికి విన్నవించాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు చంది వెంకటస్వామి కోరారు బుధవారం అంతర్జాతీయ మత్స్యకార దినోత్సవాన్ని మండల కేంద్రం లోని మత్స్యకార సొసైటీ భవనంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజులను బీసీఏలో చేర్చాలని కోరుతూ ఈనెల 15వ తేదీన ప్రతితహసీల్దార్ కార్యాలయాలలో వినతి పత్రాలు అందజేయాలని మత్సకారులు ముదిరాజులు అత్యధికంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మత్సకార సంఘం మండల అధ్యక్షులు తుమ్మల అల్లోజీ మండల ప్రధాన కార్యదర్శి మస్కూరి బంగారయ్య సొప్పరి బాలస్వామి మిద్దె యాదయ్య జగ్గని రామకృష్ణ శ్రీకాంత్ యువజన సంఘం నాయకులు కేశవులు జాజాల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడుకోలు కార్యక్రమం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామంలో బదిలీపై వెళుతున్న ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణయ్య, పాండయ్య, తిరుపతమ్మ ఉపాధ్యాయులకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు కలిసి ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి గ్రామంలో విద్యాభివృద్ధికి తోడ్పాటు ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య గౌడ్, కల్వకుర్తి బిఆర్ఎస్వి అధ్యక్షులు దారమోని గణేష్, ఉపాధ్యాయులు పుష్పలత, ఉమాదేవి, రామేశ్వరయ్య, ఆంజనేయులు, శివ కుమార్, వైడూర్య, భాగ్యమ్మ, కాంప్లెక్స్ హెచ్ఎం వెంకటయ్య, విజయ భాస్కర్, గ్రామ కార్యదర్శి కృష్ణ, జంగయ్య, గ్రామ ప్రజలు షబ్బీర్, ఖాజా, బాలరాజ్ తదితరులు ఉన్నారు.

## బెల్లయ్య నాయక్‌ను కలిసిన గిరిజన నాయకులు



**నవాబ్ పేట మేజర్‌న్యూస్.**.తెలంగాణ షెడ్యూల్ ట్రైబల్స్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన తేజావత్ బెల్లయ్యా నాయక్ ను మహబూబ్ నగర్ జిల్లా డిసిసి ఎస్టీ సెల్ వి లింగం నాయక్ ఆధ్వర్యంలో ఘనంగాసన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ శివ నాయక్,మహబూబ్ నగర్ టౌన్ ఎస్టీ సెల్ చైర్మన్ పి రవి నాయక్,జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మోహన్ లాల్ నాయక్, కే హరి నాయక్,ఎస్టీ సెల్ జిల్లా నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా జాతీయ మత్స్యకార దినోత్సవ వేడుకలు



**మఖ్తల్ మేజర్ న్యూస్** పట్టణంలోని మత్స్యకార పారిశ్రామిక భవనంలో జాతీయ మత్స్యకార దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ముదిరాజ్ లు హాజరై, కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారుల సంక్షేమం కోసం మరిన్ని మెరుగైన పథకాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నేతలు కావలి శ్రీహరి,డాక్టర్ శ్రీరామ్,చందాపూర్ శేఖర్,తిరుపతి నర్సిములు,వల్లంపల్లి లక్ష్మణ్,కావలి ఆంజనేయులు, కట్టా వెంకటేష్,కర్ని గోపి, మామిళ్ల బుగ్గప్ప,వాకిటి శ్యామ్,లొడ్డ అంజి, వల్లంపల్లి మధు,గురు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

### - కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి - సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి - సీఐటీయు నాయకులు



**పెద్దమందడి, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయు నాయకులు డిమాండ్ చేశారు. సిఐటియు కేంద్ర కమిటీ పిలుపు మేరకు కోరికల దినం సందర్భంగా బుధవారం ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి, అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నారాయణమ్మ, రమాదేవి ,బాలమణి ,రాధ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత సంస్కరణలు, ప్రైవేటీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేసేందుకు ముందుకు పోతుందని అన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, బొగ్గు బ్లాకుల వేలానికి పూనుకున్నదని, ఈపీఎఫ్ సకాలంలో చెల్లించని యాజమాన్యాలకు విధించే జరినామాను భారీగా తగ్గించిందని, కార్పోరేట్ – మతోన్మాదులను ప్రసన్నం చేసుకుని వారికి లాభాలు కట్టబెట్టేందుకు నిశ్చయంగా ఉన్నదని, కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించేందుకు కార్మిక వర్గ పోరాటాలు ఉధృతం చేయడానికి దేశవ్యాప్తంగా కోరికల దినం పాటించండం జరుగుతుందని వారు అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికులందరికీ కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు ఎగ్జామ్ రద్దుచేసి పారితోషికాలు కాకుండా కనీస వేతనాలు నిర్ణయించాలని, అంగన్వాడి, మధ్యాహ్నం భోజనం, ఐకెపి వివోఏ, వైద్య ఆరోగ్య రంగంతో పాటు వివిధ స్కీం లలో పనిచేస్తున్న స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి కార్మిక చట్టాలు అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పిఎఫ్ ,ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మీసేవ ఉద్యోగులకు జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు రామచంద్రమ్మ, వెంకటేశ్వరమ్మ, మరోనిలక్ష్మి, మండల పరిధిలోని అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు

## సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల పట్టణానికి చెందిన వివిధ వార్డుల లో సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి లబ్ధిదారులకు బుధవారం అందజేశారు. గద్వాల పట్టణానికి చెందిన 17 మంది లబ్ధిదారులకు రూ.3,69,500 మంజూరైనట్లు తెలిపారు. వెంకటన్న కు రూ. 18 వేలు, శలిమియ్య కు రూ. 33 వేలు, జహంగీర్ కు రూ. 6 వేలు, దౌలత్ బీ కు రూ. 7500, మజహర్ కు రూ.13 వేలు, పరశు రాముడు కు రూ. 5వేలు, రవి కు రూ. 60వేలు, శంకరప్ప కు రూ.10,500, గౌతమీ రూ.25 వేలు, గౌతమీకు రూ.5 వేలు, అనిల్ కుమార్ కు రూ.15 వేలు, నరసింహరాజు కు రూ.14వేలు, రాజుకు రూ.8వేలు, జీవని కు రూ.18 వేలు, ఫయ్యూమ్ భైజ్ కు రూ.45 వేలు, దామోదర్ గౌడ్ కు టు. 24వేలు, రామాంజనేయులు కు రూ.8500ల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ మురళీ, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, సాయి శ్యామ్ రెడ్డి, రామయ్య శెట్టి, రిజ్వాన్, నాయకులు , వేణు గోపాల్, జమ్మిచేడు సతీష్ , కురుమన్న, గోవిందు, ధర్మానాయుడు, గంట రమేష్, పుట్ట విజయ్, రామాంజనేయులు, దౌలన్న, నల్లారెడ్డి, వీరేష్, దేవన్న, రహేమన్, మన్యం, మొయినుద్దీన్, ఎంకే ప్రవీణ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమర్ధ వంతమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కవుల నరహరి ముదిరాజ్



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో మంగళవారం భారతీయ జనతా పార్టీ నాయకులు ఆ పార్టీ అనుబంధ సంస్థ భారతీయ కిసాన్ మోర్చా నాయకులు నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో రైతు భరోసా, రైతు రుణ మాఫీ విషయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గం కాలయాపన చేస్తుందనే విషయాన్ని ధన్వాడ మండల కాంగ్రెస్ నాయకులు ఖండిస్తూ వారి అపరిపక్వతకు నిదర్శనంగా భావిస్తున్నామని తెలియచేస్తూ గత ప్రభుత్వం రైతు బంధు పథకం చెట్లకు పుట్టలకు, రియల్ వెంచర్లకు, వ్యవసాయేతర భూములకు, పెట్టుబడి సాయం అవసరం లేని భూస్వాములకు వర్తింప చేస్తూ ప్రజాధనం లూటీ చేస్తుంటే అప్పనంగా చూసిన నాయకులు ప్రస్తుతం అఖిల పక్ష రైతాంగముతో రైతు సదస్సులు నిర్వహిస్తూ ప్రజాభిప్రాయం సేకరిస్తూ ప్రజాధనం వృధా కాకుండా చేస్తుంటే వీరికి కాలయాపన గా కనిపిస్తుందని ఎద్దేవా చేశారు.మరి రైతు రుణ మాఫీ గురించి గత ప్రభుత్వం విడతల వారీగా రుణ మాఫీ చేసి ప్రజా దానం నిరుపయోగంగా మారిన వైనాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ , గతం లో భారత దేశంలో ఏ రాష్ట్రం లో జరగని విధంగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో మాజీ ముఖ్యమంత్రి వర్యులు దివంగత నేత వైయస్ రాశేఖరరెడ్డి ఒకే విడతలో రైతు రుణ మాఫీ చేసిన అంశాన్ని గుర్తు చేస్తూ ప్రస్తుతం రుణ మాఫీ గైడ్ లైన్స్ పై మేధావులు ఆర్థిక నిపుణులతో, ఒకే విడతలో రుణ మాఫీ చేసే అంశాన్ని చర్చిస్తుంటే కాలయాపన గా చిత్రీకరించడం భారతీయ జనత పార్టీ నాయకుల అవివేకానికి నిదర్శనమని మరొక్కసారి తెలియచేస్తూ ఆగస్టు 15:వా తారీఖు లోగా రుణ మాఫీ చేసి ఇచ్చిన మాట నెరవేర్చుకుంటామని తెలియచేశారు. ఇట్టి పత్రికా సమావేశంలో ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావలి. నరహరి ముదిరాజ్, మండల కిసాన్ సెల్ అద్యక్షుడు చీర్ల సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు జెట్రెమ్ లక్ష్మయ్య గౌడ్, జుట్ల ఆనంద్ గౌడ్ , మాజీ కో ఆప్షన్ సభ్యులు రెహమాన్ ఖాన్, కెంచే నరేందర్, ఒగ్గు వెంకట్రాములు, శాకిర్, వి.రాము గౌడ్,బోయ రమేష్ పాల్గొన్నారు.

## కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి

### - సిఐటియు యూనియన్ జిల్లా కో కన్వీనర్ గోవింద్ రాజ్




**మక్తల్ మేజర్‌న్యూస్:** స్వాతంత్రం పూర్వం నుండే కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యజమానులకు అనుకూలంగా సవరించి కార్మికులను కట్టు బానిస సత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్లను కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిందని వాటిని వెంటనే రద్దు చేయాలని సిఐటియు నారాయణపేట జిల్లా కో కన్వీనర్ గోవింద్ రాజ్ డిమాండ్ చేశారు . బుధవారం రోజు మక్తల్ మండల కేంద్రంలోని తహాసిల్దార్ కార్యాలయం ముందు ఆశ,అంగన్వాడిలా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఆశాలకు నిర్వహించబోయే ఎగ్జామును వెంటనే రద్దు చేయాలని కనీస వేతనం 25వేల రూపాయలు అమలు చేయాలని అంగన్వాడీలకు రిటర్మెంట్ బెనిఫిట్ రెండు లక్షల రూపాయలకు పెంచాలని అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజన కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితర స్కీములను రక్షించాలని, వాటికి తగిన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు బొగ్గు బ్లాక్ లను ప్రైవేట్ వారికి ఇవ్వొద్దని సింగరేణికే కేటాయించాలన్నారు. గ్రామపంచాయితీ కార్మికుల మల్టి పర్పస్ విధానం రద్దు చేయాలన్నారు. కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని గోవింద్ రాజ్ అన్నారు.అనంతరం వివిధ డిమాండ్లతో కూడుకున్న వినతిపత్రాన్ని ఉప తహసిల్దార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి మక్తల్ మండల యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ మంజుల డి.విజయలక్ష్మి రాధిక నాయకులు గోవిందమ్మ, యశోద, సుజాత, లక్ష్మి, మణెమ్మ, పాల్గొన్నారు

## ఆశా వర్కర్ల సమస్యలను అమలు చేయాలని నిరసన



**గోపాలపేట మేజర్న్యూస్:** ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం నిరసన వ్యక్తం చేస్తూ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ తిలక్ కుమార్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు ఎన్హెచ్ఎం స్కీంకు బడ్జెట్ పెంచాలని ప్రైవేటీకరణ చేయకూడదని ఆశలకు నష్టం కలిగించే ఎగ్జామ్ ను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకూడదని 45వ ఐఎల్సి సిఫారసులు అమలు చేయాలని ఆశలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26000 పెంచాలని పిఎఫ్ ఈఎస్ఐ తదితర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని ప్రతి నెల పదివేల రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని దేశవ్యాప్తంగా ఆశా వర్కర్లకు స్కీమ్ వర్కర్ల అందరికీ పే కమిషన్ ఏర్పాటు చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని తదితర డిమాండ్లతో కూడిన వినత్పత్రాన్ని తాసిల్దార్ కి అందజేశారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు పాల్గొన్నారు

## ఉపాధ్యాయులకు సన్మానం



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ముడుమల్ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిజాముద్దీన్ ఆధ్వర్యంలో బుధవారం వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఏర్పాటుచేసి ప్రమోషన్పై విచ్చేసిన, బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో మహోన్నతమైనదని బదిలీపై ఎక్కడికి వెళ్ళినా అంకితభావంతో పనిచేయాలని, విద్యను బోధించే భాగ్యం ఒక ఉపాధ్యాయుడికే ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని కోరారు. అనంతరం పిఆర్టియుటిఎస్ మండల శాఖ తరపున ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నింగమ్మ, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు డీ. శేఖర్, బీటీఎమ్ ఫౌండేషన్ అధినేత తిమ్మయ్య, సభ్యులు వెంకటేష్, రవికుమార్, సోఫీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ మత్స్యకారుల దినోత్సవం



**మరికల్ మేజర్న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో బుధవారం స్థానిక గజలమ్మ దేవాలయ ప్రాంగణంలో ముదిరాజ్ ఆధ్వర్యంలో జాతీయ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా కేకు కట్ చేసి మత్స్యకార కుటుంబాలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ ముదిరాజులకు సముచిత స్థానం ఇవ్వాలని బీసీడీ నుంచి బీసీఏ కి మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో మరికల్ మత్స్యకార సంఘం అధ్యక్షులు. కానుగంటి నారాయణ, డైరెక్టర్లు సూరిటీ శేఖర్, జంపుల కొండయ్య, మడ్డి రాజు, కురుమన్న, అడిగోని శేఖర్ మత్స్య సహకార సంఘం మరికల్ పట్టణ సీనియర్ నాయకులు పెంటమీది నర్సింలు, సూరిటీ శ్రీనివాసులు, జంగిడి రాజు, పోలేమోని రామకృష్ణ, జంగిడి మొగులప్ప, జంగిడి చంద్రశేఖర్, జంగిడి రవి, జంగిడి ఆంజనేయులు, పోలేమోని రమేష్, కాటేకొండ ఆంజనేయులు, పొలెమోని రాజశేఖర్, అంజప్ప సూరిటీ వెంకటేష్, కే సాయి, పి.అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జూపల్లిలో గొర్రెలు, మేకల సంతం వేలం వాయిదా

**చారకొండ:మేజర్ న్యూస్ :** మండలంలోని జూపల్లి పంచాయతీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన గొర్రెలు, మేకల సంత వేలం వాయిదా పడినట్లు ఎంపీడీవో ఇసాక్ హుసేన్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఉత్తర్వుల ప్రకారం గత సంవత్సరం కంటే బుధవారం పాడిన వేలం తక్కువగా పాడడంతో వేలం వాం మీదా వేస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే వేలం తేదీని ప్రకటిస్తామని ఎంపీడీవో ఇసాక్ హుసేన్ తెతిపారు. కార్యక్రమంలో ఎంపీవో వెం కటేష్ పంచాయతీ కార్యదర్శులు వినోద్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## డయేరియా నివారణపై అవగాహన కలిగించండి - కలెక్టర్ బి సంతోష్



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్న్యూస్:** డయోరియా నివారణపై ప్రజలకు పూర్తి అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ బి సంతోష్ జిల్లా వైద్యా అధికారులకు ఆదేశించారు. జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు ఓఆర్ఎస్ జింకు మాత్రలు చిన్నపిల్లలలో ఉపయోగించడం వలన డయేరియా (నీళ్ల విరోచనాలు) నివారించవచ్చని ఇట్టి కార్యక్రమం పై అవగాహన కల్పించవలసిందిగా ఆదేశించినారు. డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ సుధాకర్ లాల్ మాట్లాడుతూ ఓఆర్ఎస్ డిపోలను సబ్సెంటర్ స్థాయిలో ఏఎన్ఎంలు,ఆశలు ఓఆర్ఎస్ జింకు టాబ్లెట్లు డయేరియా బారినపడిన చిన్నారులకు అందజేయాలని ఇట్టి కార్యక్రమం జులై 1 నుండి ఆగస్టు 31 వరకు యుద్ధ ప్రాతిపదికన అవగాహన మరియు అమలు చేయాలని ప్రాథమిక కేంద్ర అధికారులకు సూచించారు. సంబంధిత డిప్యూటీ డిఎంహెచ్వోలు విధిగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవికుమార్, జిల్లాకుసరిపడ ఓఆర్ఎస్ జింకు మాత్రలు అన్ని ఆరోగ్య కేంద్రాలకు పంపించడమైనదని ఇట్టి మాత్రలు ప్రతి ఆశ వర్కర్ తీసుకొని నీళ్ల విరేచనాల బారిన పడిన చిన్నారులకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అధికారులు డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ వెంకట దాస్, డాక్టర్ భీమా నాయక్, డాక్టర్ తారా సింగ్,ప్రోగ్రాం అధికారులు,క్లస్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

## చెంచులు ఆహార పంటలపై ఆసక్తి చూపాలి

### - చెంచు గిరిజన రైతులకు వ్యవసాయ పనిముట్లు పంపిణి





**లింగాల, మేజర్ న్యూస్:** చెంచు గిరిజనులు ఆహార పంటలపై ఆసక్తి చూపే విధంగా కోనేరు సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించి ప్రోత్సహిస్తున్నట్లు కోనేరు సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ పెద్దులయ్య అన్నారు. శనివారం కోనేరు సంస్థ ఆధ్వర్యంలో లింగాలలోని అప్పాయిపల్లి, దారారం, బల్మూర్ మండలంలోని బిళ్ళకల్, చెంచుగూడెం తో పాటు బల్మూరులోని చెంచు కాలనీలో చెంచు ప్రగతి సేవా కేంద్రాలను ఏర్పాటు చేసి ఆదివాసి చెంచు గిరిజన రైతులకు వ్యవసాయ పనిముట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెంచు రైతులు వాణిజ్య పంటలైన పత్తి, పల్లి, మిర్చి పంటలు సాగుచేసి అధిక పెట్టుబడి పెట్టి అప్పుల పాలు కాకుండా ఆహారధాన్యాల పంటలు సాగుచేసుకొని ఆహార భద్రతను పొంది ఆరోగ్యాంగా ఉండాలనే ఉద్దేశంతో ఆహార ధాన్యాల పంటల విత్తనాలను కూడా అందించినట్లు తెలిపారు. చెంచులు వ్యవసాయ పరంగా ఇతరులపై ఆధారపడకుండా ఆర్థికంగా ఎదగడానికి తమ సంస్థ చేయూత అందిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయం చేసుకొనుటకు అవసరం అయిన అన్ని రకాల పనిముట్లను చెంచు ప్రగతి సేవా కేంద్రాల కమిటీ సభ్యులు వాటిని పూర్తి స్థాయిలో సద్వినియోగపరుచుకోవాలని కోరారు. చెంచులు తమ భూములను ఇతరులకు లీజుకు ఇవ్వకుండా తామే స్వయంగా సాగు చేసుకోవాలని సూచించారు. ఇక ముందు అన్నిరకాల కూరగాయల విత్తనాలు కూడా సరఫరా చేయడం జరుగుతుందని, కావున వీటన్నింటిని వినియోగించుకుని ఆరోగ్యాంగా,ఆర్థికంగా ఎదగాలని సూచించారు.

## జాతీయ మత్స్య రైతుల దినోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ



**మహబూబ్నగర్ మేజర్న్యూస్ :** ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో బుధవారం జాతీయ మత్స్య రైతుల దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయ్ కుమార్ వాల్పోస్టర్ను విడుదల చేశారు. డా :విజయకుమార్ మాట్లాడుతూ చేపల ప్రోటీన్ కోసం పెరుగుతున్న డిమాండ్ ను తీర్చడంలో, ఉపాధి అవకాశాలను సృష్టించడంలో, దేశ ఆహార భద్రతకు దోహదం చేయడంలో చేపల రైతులు పోషించే ముఖ్యమైన పాత్రను గుర్తించడానికి జాతీయ చేపల రైతు దినోత్సవం ఒక ముఖ్యమైన వేదికగా పనిచేస్తుంది. ఆధునిక ఆక్వాకల్చర్ పద్ధతులను అవలంబించడంలో, చేపల ఉత్పాదకతను మెరుగుపరచడంలో, జలవనరులను సంరక్షించుకోవాలన్నారు. అంకితభావం, ఆవిష్కరణను ఇది చాటి చెబుతుంది. కొన్నేళ్లుగా, శాస్త్రీయ పరిశోధన, సాంకేతిక జోక్యాలతో మత్స్య రంగం గణనీయమైన పురోగతిని సాధించింది అంటూ మాట్లాడారు. ఈ సందర్భంగా జంతుశాస్త్ర విభాగతిపతి జి స్వాతి మాట్లాడుతూ, విజ్ఞానాన్ని వ్యాప్తి చేయడానికి, అనుభవాలను పంచుకోవడానికి , భాగస్వాముల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి దేశవ్యాప్తంగా సెమినార్లు, వర్క్ షాప్ లు, ఎగ్జిబిషన్ లు, ఇంటరాక్టివ్ సెషన్ లు వంటి వివిధ కార్యకలాపాలను నిర్వహిస్తు మత్స్య రంగానికి చెందిన నిపుణులు, వృత్తి నిపుణులు ఆక్వాకల్చర్ లో తాజా పరిణామాలు, పరిశోధన ఫలితాలు, నూతన ధోరణులపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ కోఆర్డినేటర్ ఆర్.లావణ్య అధ్యాపకులైన డాక్టర్. బి.మధుసూదన్, డాక్టర్. సిహెచ్. శివప్రసాద్, ఎం. వెంకటరమణమూర్తి, ఆసియా బేగం, నాగలింగం, డా.బి. నరేష్ తోపాటు విద్యార్థినులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాలలో సేవా కార్యక్రమాలలో ముందున్న శోభన్ బాబు సేవా సమితి

### - తెలంగాణ రాష్ట్ర శోభన్ బాబు సేవా సమితి చైర్మన్ తమ్మలి రామకృష్ణ





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** సినీ నటుడు శోభన్ బాబు సేవా సమితి ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లో సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని శోభన్ బాబు సేవా సమితి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ తమ్మలి రామకృష్ణ తెలిపారు. అటు విద్యార్థులకు, ఇటు సమాజంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేద ప్రజలను ఆదుకోవడంలో సంఘం ఎప్పుడు ముందుంటుందని ప్రతి ఏడాది ఉత్తమ అవార్డులతో పాటు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు, పేద విద్యార్తులకు నోటు పుస్తకాలు అందజేయడం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. గత 16 సంవత్సరాల పాటు రెండు రాష్ట్రాలలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. వైజాగ్లో నిర్వహించిన పలు కార్యక్రమాలకు ఆంధ్రప్రదేశ్ హోమ్ మంత్రి వంగలపుడి అనిత హాజరై సేవా కార్యక్రమాలను ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. శోభన్ బాబు 88వ పుట్టిన రోజు సందర్భంగా వైజాగ్లో నందవరపు సోములు ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**బిజినపల్లి మేజర్‌న్యూస్:** ఉరి వేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలపరిధిలోని వెలుగొండ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కుందేళ్ళ నాగరాజు బుధవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఫ్యాన్కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని గమనించిన కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో సమాచారం ఇచ్చారు మృతుడు నాగరాజు తన తమ్ముడు బీరయ్య గత రెండు రోజుల క్రితం ఇంటిదగ్గర గొడవపడ్డారని ఆ విషయంపై తమ్ముడు బీరయ్య అన్న పైన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయించాడని ఆ విషయంపై మనస్థాపానికి గురి అయిన నాగరాజు ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుని భార్య కుందేళ్ళ లక్ష్మి తెలిపారు మృతుని భార్య లక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగ శేఖర్ రెడ్డి తెలిపారు

## బాధిత కుటుంబాలకు పరామర్శ



**పానగల్ (మేజర్ న్యూస్):** మండల కేంద్రంలో బుధవారం పలు బాధిత కుటుంబాలను రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబెదుల్ల కొత్వాల్ పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన తంబళ్ల అలివేలమ్మ దశ దిన కర్మ కార్యక్రమంలో అయన పాల్గొని కాంగ్రెస్ నాయకులతో కలిసి నివాళి అర్పించిచారు. పానగల్ మత్సకార సంఘం మాజీ అధ్యక్షుడు యాపచెట్టు నర్సింహ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన వారి నివాసానికి వెళ్లి నర్సింహా మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ యాపచెట్టు నరసింహ మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, అంతకుముందు ఆయన తంబళ్ల అలివేల దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఉబేదుల్లా కొత్వాల్ వెంట కాంగ్రెస్ నాయకులు రాము యాదవ్, నజీర్, నరేందర్ గౌడ్, సింగోటం తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 33వ వార్డుకు చెందిన దండు మోహన్ గుండెపోటుతో బుధవారం మరణించాడు. ఈ విషయాన్ని వార్డుకు చెందిన కూరగాయల రవి, ఏఆర్‌గౌడ్‌లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మృతుని కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థిక సాయం అందజే శారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ య్య ,వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, కౌన్సిలర్స్ లక్ష్మీ రవి యాదవ్, సత్యమ్మ శరవంద, జయసుధ మధు గౌడ్ ,ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, శశాంక్ సాగర్, తాడిపర్తి శంకరయ్య, 18వ వార్డు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గజ్జల సుబ్రహ్మణ్యం, గజ్జల విజయ్‌లు కలిసి దండు మోహన్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## విద్యుత్ షాక్‌తో డీసీఎం డ్రైవర్ మృతి





**నవాబ్ పేట మేజర్ న్యూస్..** ఇప్పటూరు గ్రామం నుండి లోకి రావు మీదిగా లింగంపల్లికి చెందిన మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి పొలంలోకి మామిడి మొక్కలు తీసుకొస్తున్న కాకినాడ వాసులు డీసీఎం డ్రైవర్ పెద్ద లైన్ కరెంటు వైర్లు మామిడి చిగుర్లకు తగలడం వలన ఆ నిండు ప్రాణం బలైపోయింది ఆ ప్రాణానికి కారణమైన విద్యుత్ తీగలు.కాకినాడ నుంచి తెలంగాణకు వచ్చి విద్యుత్ షాక్ తో చనిపోయిన ఘటనపై స్థానిక ప్రజలు విచారం వ్యక్తంచేశారు.

# కార్మికులకు ఐదు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి

## - ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలి - సీఐటీయు నాయకులు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** గ్రామపంచాయతీ కార్మికులకు బకాయి పడ్డ ఐదు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయు నాయకులు డిమాండ్ చేశారు. సీఐటీయు కేంద్ర కమిటీ పిలుపు మేరకు కోరికల దినం సందర్భంగా బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు 350 మంది కార్మికులతో ధర్నా నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో సీఐటీయు నాయకులు మాట్లాడుతూ... కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను , మున్సిపల్ కార్మికులకు వ్యతిరేకంగా వచ్చిన జీవో నెంబర్ ఒక 10, 37 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటికరన చేస్తున్నదని దానిని వెంటనే వెనక్కి తీసుకోవాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ,బొగ్గు బ్లాక్ ల వేలాన్ని ఆపాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గంధం మదన్ ,బుచ్చమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు కే .సునీత, సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు డి కురుమయ్య , సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, అంగన్వాడి వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బి కవిత, ప్రాజెక్టు అధ్యక్షురాలు జి .జ్యోతి, మున్సిపల్ యూనియన్ నాయకులు గడ్డం కురుమయ్య, యాదగిరి ,జిల్లా అధ్యక్షులు చంద్రయ్య, వాటర్ వర్కర్స్ అధ్యక్షులు నరేష్ గౌడ్, భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు జి. బాలస్వామి, ప్రధాన కార్యదర్శి రాబర్ట్, కలెక్టరేట్ స్వీపర్స్ యూనియన్ నాయకులు సువర్ణ ,కృష్ణవేణి ,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు హనుమంతు నాయక్, అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, మున్సిపల్ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, కలెక్టరేట్ స్వీపర్లు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి. - సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము



పానగల్ డిప్యూటీ తహసిల్దార్ అశోక్ కు వినతి పత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

**పానగల్ (మేజర్ న్యూస్ ):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత సంస్కరణలు, ప్రైవేటీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేసేందుకు కుట్రలకు పూనుకుంటుందని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ అమలు విధానాన్ని వెంటనే ఉపసహరించుకోవాలని సిఐటియు వనపర్తి జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సిఐటియు కేంద్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం పానగల్ తాహసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సూర్యవంశం రాము మాట్లాడారు, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలను నివారించి కార్మిక హక్కులను కాపాడుకునేందుకు దేశవ్యాప్తంగా కార్మిక పోరాటాలను ఉధృతం చేయడం కోసం సిఐటియు కేంద్ర కమిటీ పలు కార్యక్రమాలను చేపడుతుందన్నారు, నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని బొగ్గు బ్లాకుల వేలానికి పూనుకున్నదని, ఈపీఎఫ్ సకాలంలో చెల్లించని యాజమాన్యాలకు విధించే జరినామాను భారీగా తగ్గించి కార్పొరేట్ మతోన్మాదులను ప్రసన్నం చేసుకునే పనిలో బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందని విమర్శించారు, కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించేందుకు కార్మిక వర్గ పోరాటాలు ఉధృతం చేయడానికి జులై 10న దేశవ్యాప్తంగా కోరికల దినం పాటించడం జరుగుతుందన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని కార్మికులందరికీ కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించి అమలు చేయాలని అయన డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు ఎగ్జామ్ రద్దుచేసి పారితోషికాలు కాకుండా కనీస వేతనాలు నిర్ణయించాలని, అంగన్వాడి, మధ్యాహ్నం భోజనం, ఐకెపి వివోఏ, వైద్య ఆరోగ్య రంగం తో పాటు వివిధ స్కీం లలో పనిచేస్తున్న స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి కార్మిక చట్టాలు అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు, గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించి మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలన్నారు, హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న అమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు, మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసిల్దార్ అశోక్‌కు సూర్యవంశం రాము కార్మికులతో కలిసి అందజేశారు, కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల నాయకురాలు మహేశ్వరి, సుజాత, లక్ష్మీ, అలివేల, సువర్ణ, రామేశ్వరమ్మ, ఆశమ్మ, పార్వతి అంగన్వాడి యూనియన్ మండల నాయకురాలు శారద, అలివేల, మాధవి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు కిషన్ నాయక్, ఎల్ల స్వామి. నాగన్న, రాజు,హరిజనయ్య, చంద్రశేఖర్, బాలస్వామి. శేషన్న తదితరులు పాల్గొన్నారు.

# షీటీంపై అవగాహన కలిగి ఉండాలి



**కృష్ణ మేజర్ న్యూస్ :** మహిళలు, బాలికలు తప్పకుండా షీ టీంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని షీ టీం సభ్యులు బాలరాజు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కున్సి జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మాయిలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని, మహిళలు, విద్యార్థులకు రక్షణ మరియు భద్రత కొరకు ఏలాంటి సమయంలోనైనా తమకు షీటిమ్ ఉంటుందనే విషయంపై అవగాహన కలిగి ఉండాలని ఎవరైనా వేధింపులకు పాల్పడితే వెంటనే డయల్ 100, మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 8712670398 కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. గుడ్, బ్యాడ్ టచ్ , ఈవ్ టీజింగ్ గురించి తెలియజేశారు. అదేవిధంగా మత్తు పదార్థాలు తీసుకోవడంలో కలిగే అనర్థాలను వివరించారు. మైనర్లు వాహనాలు నడపొద్దని నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా ఫేస్బుక్ ,వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వినియోగంలో సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సైబర్ నెరానికి గురైతే1930 సమాచారం అందించాలని సూచించారు. సోషల్ మీడియా హరాస్మెంట్, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు, ఫోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్, గృహింస చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు బాలరాజు, సమీనా, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిఎమ్మార్పీఎస్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సదస్సు చేయండి విజయవంతం చేయండి

### - టిఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి బాలరాజు మాదిగ



**ధన్వాడ మేజర్‌న్యూస్ :** టిఎంఆర్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి బాలరాజ్ మాట్లాడుతూ నేడు అంబేద్కర్ కళాభవనము మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సదస్సు నిర్వహించడం జరుగుతుంది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టీఎంఆర్పిఎస్ వ్యవసాయ అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ రాష్ట్ర అధ్యక్షులు సిరిస నోళ్ళ బాలరాజు మాదిగ మరియు రాష్ట్ర నాయకులు పాల్గొంటారని కావున ఇట్టి కార్యక్రమనికి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎలుక బాలరాజ్ మాదిగ టి ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు రామచంద్రయ్య తిరుపతయ్య గుంతలు వెంకటయ్య, పింజర, దైవం, రాములు, వెంకటయ్య, ఈశ్వరయ్య, కథలయ్య, రాజు, ఆశన్న, తిమ్మన్న, గండి శీను, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌ల ఐక్యతను చాటుదాం - కావేరమ్మపేట ముదిరాజ్ సంఘం



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** సంఘటితమై ముదిరాజుల ఐక్యతను చాటుదామని కావేరమ్మపేట ముదిరాజ్ సంఘ నాయకులు పేర్కొన్నారు. హైదరాబాద్ కంచన్ బాగ్ కు చెందిన రాష్ట్ర ముదిరాజ్ సంఘం నాయకులు సామ పృథ్వీరాజ్ ముదిరాజ్ సమకూర్చిన ద్విచక్ర వాహన, సెల్ ఫోన్ బ్యాక్ కవర్ ముదిరాజ్ స్టిక్కర్లను బుధవారం కావేరమ్మపేటలో ముదిరాజ్ సంఘ సభ్యులు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ అన్ని రంగాల్లో వెనుకబడిన, కులవృత్తి లేని ముదిరాజులను బిసిడి గ్రూపు నుంచి బీసీఏలోకి మార్చాలని, ప్రస్తుత ప్రభుత్వ ముదిరాజులను బీసీఏలోకి మార్చి తగిన న్యాయం చేయాలని, ఆర్థికంగా వెనుకబడిన ముదిరాజ్ యువకులు బిసి డి గ్రూపులో ఉండటంతో ఉద్యోగ అవకాశాలు లభించడం లేదని, రాష్ట్రంలో భర్తీ చేయనున్న వివిధ ఉద్యోగాలలో ముదిరాజులకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు గుండు చంద్రమౌళి ముదిరాజ్, గిరమోని రవీందర్ ముదిరాజ్, కావలి శ్రీధర్ ముదిరాజ్, గోనెల నరేందర్ ముదిరాజ్, గుండు శ్రీశైలం ముదిరాజ్, గోనెల కుమార్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## రైతులకు షరతులు లేకుండా రుణమాఫీ చెయాలి



**మక్తల్ మేజర్‌న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఏకకాల రుణమాఫీ పథకంలో ఎలాంటి షరతులు విధించకుండా రెండు లక్షల లోపు రుణమాఫీని చెయ్యాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర నాయకులు యాదగిరి డిమాండ్ చేశారు.బుధవారం అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఎఐపికెయస్ మక్తల్ సమావేశానికి మండల అధ్యక్షులు ఆనంద్ అధ్యక్షత వహించగా అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర నాయకులు యాదగిరి, జిల్లా అధ్యక్షులు భగవంతు, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రామరెడ్డి హాజరై మాట్లాడుతూ...తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలను వెంటనే నెరవేర్చాలని రైతు రుణమాఫీ,రైతుబంధు, వరి పంటకు బోనస్ గా 500 రూపాయలు, పంటల బీమా అమలు చేయాలని జూలై 22 నుండి 29 తారీకు రైతాంగ సమస్యల మీద ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని ఏఐపికెయస్ నాయకులు గ్రామాల్లో రైతు సంఘం కమిటీలు వెయ్యాలని అన్నారు. రైతు రుణమాఫీని ఏ షరతులు లేకుండా మాఫీ చేయాలని రైతుభరోసా ఎన్ని ఎకరాలు ఉన్నా పది ఎకరాల వరకు ఇవ్వాలని, కౌలు రైతులకు రైతు భరోసా కొత్త రేషన్ కార్డులు విడుదల చేయాలని రైతులకు సబ్సిడీ కింద యంత్రాలు ఎరువులు ఉచితంగా ఇవ్వాలని ధరణి సమస్యలు భూ సమస్యల పెండింగ్లో ఉండకూడదని ఏఐపికెయస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు ఆనంద్ కార్యదర్శి పంచదేవ్ పాడ్ రాజు,పంచదేవ్ పాడ్ ఆంజనేయులు, వెంకట్ రెడ్డి,లక్ష్మన్న,రాజు, మైముదు, అంజి, లోకేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు

## నేడు చారకొండలో మేకలు, గొర్రెల సంత వేలం



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గురువారం ఉదయం 11 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో మేకల , గొర్రెలు బహిరంగ సంత వేలం పాట నిర్వహిస్తున్నట్లు గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీవో ఇసాక్ హుసేన్, పంచాయతీ కార్యదర్శి గణేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ మాట్లాడుతూ వేలంలో పాల్గొనే వారు సకాలంలో రావాలని కోరారు.

## కోర్టు ఏర్పాటు హర్షం వ్యక్తం చేసిన అడ్వకేట్ శ్రీనివాసులు

**మక్తల్ మేజర్ న్యూస్** నియోజకవర్గ కేంద్రంలో కోర్టు ఏర్పాటు చేయడంతో స్థానిక మక్తల్ ప్రాంతానికి చెందిన అడ్వకేట్లు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా అడ్వకేట్ శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి మక్తల్ లో కోర్టు ఏర్పాటు కొరకు ప్రత్యేక శ్రద్ధ వహించినందుకు వాకిటి శ్రీహరికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని అడ్వకేట్ల ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులను కలిసి ప్రత్యేక అభినందన తెలియజేసి సన్మానిస్తామని అడ్వకేట్ శ్రీనివాసులు అన్నారు

## ఘనంగా 76వ ఏబీవీపీ జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు - ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్ :** బుధవారం పట్టణ కేంద్రంలో ఏబీవీ విద్యార్థి సంఘం కళాశాల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమములో ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ మాట్లాడుతూ ఎబివిపి 75 వసంతాల ఉత్సవాలు పూర్తిచేసుకుని విశ్వంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా అవతరించిందన్నారు. ఎబివిపి సభ్యత్వం ఇప్పటికి 54,85,514, విద్యార్థి పరిషత్ దేశవ్యాప్తంగా దాదాపు 50 వేల కళాశాలల్లో ప్రవేశించింది. పదివేల శాఖలు కలిగి ఉంది. ఆజాద్ కా అమృత్ మహోత్సవాల సందర్భంగా 'ఏక్ గాన్ 'ఏక్ తిరంగా' కార్యక్రమానికి పిలుపునిస్తే 1,10,450 స్థలాలలో ఒకేసారి జాతీయ జెండా ఆవిష్కరించిన ఘనత ఎబివిపికి దక్కుతుంది. భౌగోళికంగా చూస్తే కన్యాకుమారి నుండి కశ్మీర్ వరకు, గుజరాత్ నుంచి మణిపూర్ వరకు ఇలా దేశంలోని దాదాపు అన్ని జిల్లాలలో విద్యార్థి పరిషత్ విస్తరించింది. అన్ని విశ్వవిద్యాలయాలలో ఎబివిపి పని నడుస్తోందన్నారు. విద్యార్థులకు ఆయామాలు, గతివిధులు పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము అన్నారు. మెడికల్, ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఆయుర్వేదికి, ఫార్మసీ ఇలా అన్ని రంగాల విద్యార్థుల కోసం, ఆయా విద్యార్థుల చదువులకు అనుగుణంగా వారిలో జాతీయ భావాలు నింపే ప్రయత్నం చేస్తున్నామన్నారు. గత 75 సంవత్సరాలుగా 'నేషన్ ఫస్ట్' ఆలోచనతో విద్యార్థి పరిషత్ దేశం కోసం, దేశ సంస్కృతి పరిరక్షణ కోసం, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో రాజీలేని ఉద్యమాలు నిర్వహించింది. ఈ ఉద్యమాల నిర్వహణలో ఎన్నో విజయాలు సొంతం చేసుకుంది. ఎన్నో అనుభవాలను పొందింది. వామపక్ష భావజాలం, విభజించే సిద్ధాంతంలా కాకుండా భారతీయ తత్వంతో కూడిన కలిసి ఉండడం, కలిసి ఆలోచించడం, కలిసి పనిచేయడం వంటి మంచి గుణాలు యువతకు నేర్పింది. కాబట్టి విద్యార్థి పరిషత్ ఆలోచనలకు ఆదరణ లభించింది. కులం, ప్రాంతం, పార్టీ వంటి సంకుచిత అంశాల కోసం పనిచేసిన విద్యార్థి సంఘాలు, అలాగే దేశాన్ని విచ్చిన్నం చేయాలని చూసిన సంఘాలు నేడు గతి లేకుండా పోయాయి. అయితే విద్యార్థి లోకానికి విద్యార్థి పరిషత్ పిలుపునిస్తోంది రండి, మీ ఆలోచన ఆధారంగా మంచి వ్యక్తులతో కలిసి, సమాజంలో మార్పు తీసుకొస్తూ కలిసి పనిచేద్దాం. భారత్‌ను విశ్వగురువుగా నిలుపుదాం. ఇటువంటి మంచి ఆలోచనలకు ఎబివిపి ఎప్పుడూ వేదికగా నిలుస్తుందని అన్నారు. విద్యార్థులకు జాతీయ విద్యార్థి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలమూరు విభాగ్ కన్వీనర్ నరేష్ తేజ , పాలమూరు జిల్లా కన్వీనర్ సతీష్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివ, శివసాగర్, వరుణ్ కార్తీక్, నవీన్, మహేష్, అరవిందు, మనీ,భవాని శంకర్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పై ప్రతి ఒక్కరు అవగహన కలిగి ఉండాలి : ఎస్సై స్వాతి



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా సాంకేతిక పరిజ్ఞానం తో కొత్త కొత్త మార్గాలలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్త గా ఉండాలని, డబ్బులు పోయాక బాధపడటం కంటే ముందే జాగ్రత్తగా ఉండటం మంచిదని కోదండ పూర్ ఎస్సై స్వాతి అన్నారు. జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు ఎర్రవల్లి మండలం లోని బి వీరాపురం గ్రమంలో ప్రస్తుతం సైబర్ నేరాలు జరుగుతున్న తీరు, ప్రజలు వాటికీ గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానం తో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, డబ్బుల పోయాక బాధపడటం కంటే అవగాహనా తో వ్యవహరించి జాగ్రత్త గా ఉండాలని అన్నారు. ముఖ్యంగా బ్యాంక్ అదికారులు ఎవరు కూడా ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడగరు అనే విషయాలను గుర్తించాలని ,బ్యాంక్ వారు ఏలాంటి మెసేజ్ లు గాని, లింక్స్ పంపరని గ్రహించాలని, ఏమైన సందేహాలు ఉంటే బ్యాంక్ కు వెళ్లి నిర్ధారించుకోవాలి అని అన్నారు. అలాగే పెండింగ్ బిల్లుల కోసం ఏదైనా ప్రభుత్వ శాఖ వారు ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడుగరనే విషయన్ని గ్రహించాలని అన్నారు. ప్రజలు ,గ్రూప్ లలో లేదా వ్యక్తిగత నెంబర్ లకు అపరిచిత వ్యక్తుల నుండి ఎస్ఎంఎస్, ఇమెయిల్స్ ద్వారా గాని,వాట్సాప్ ,ట్విట్టర్ ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్‌ను క్లిక్ చేసి మోసపోవద్దని, అలా వచ్చే మెసేజ్ లకు స్పందించవద్దు, చిన్న చిన్న తప్పిదాలతో తాము కష్ట పడి సంపాదించిన డబ్బును పోగొట్టుకోవద్దని ప్రజలకు సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే స్పందించి 1930 కి సమాచారం అందించి ఎన్ సి ఆర్ పి పోర్టల్ లో ఫిర్యాదు చెయ్యాలని లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేస్తే సైబర్ వారియర్స్ పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సైబర్ నేరగాళ్ల బ్యాంకు అకౌంట్ల ను ఫ్రీజింగ్ లో ఉంచడం జరుగుతుంది తరవాత కోర్టు ల అనుమతి ద్వారా ప్రాసెస్ చేసి బాధితులకు డబ్బులు తిరిగి ఇవ్వడం జరుగుతుందని, జిల్లా లో ఇప్పటి వరకు 36 వేల రూపాయలను రికవరీ చేసి బాధితులకు అప్పగించడం జరిగిందని అన్నారు. అనంతరం గంజాయి, కల్తీ కల్లు, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే అనర్ధాలను తెలియజేసే, దానికి సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్ లను తెలియజేసే పోస్టర్ లను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## సీఐటీయూ అడ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన




**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో జూలై 10న (బుధవారం )అంగన్వాడీలు, ఆశా వర్కర్లు సిఐటియు ఆల్ ఇండియా కమిటీ పిలుపుమేరకు కోర్కెల దినాన్ని ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తాసిల్దార్ లక్ష్మీదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు అరుణ, సునంద, మునిత, శ్యామల మాట్లాడుతూ ఆశ వర్కర్లకు నష్టం కలిగించు పరీక్షలు రద్దు చేయాలని, అంగన్వాడీ టీచర్లకు రిటర్మెంట్ బెనిఫిట్ రెండు లక్షలు, హెల్పర్లకు లక్ష రూపాయలు ఇవ్వాలని , అంగన్వాడీలు ఆశా వర్కర్లు మధ్యాహ్న భోజన కార్మికులు ఐకెపి వివో ఏలు తదితర స్కీం వర్కర్లు అందరినీ కార్మికులుగా గుర్తించి కార్మిక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు బకాయి పడ్డ ఐదు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని ,ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించాలని, అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జయమ్మ, విజయలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు

## తోటి స్నేహితుడికి ఆర్థిక సహాయం



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** తమతో కలిసి విద్యాబుద్ధులు నేర్చుకున్న చిన్ననాటి స్నేహితుడైన రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన పల్లె ఆంజనేయులుకు కంటి చూపు మందగించి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారన్న సమాచారం తెలుసుకున్న మండల కేంద్రానికి చెందిన అతని చిన్ననాటి మిత్రులైన శ్యాంసుందర్ రెడ్డి, వనపర్తి శ్రీనివాసులు, అన్మగల్ల నర్సింలు 1994-1995 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు తరఫున పదివేల రూపాయలను ఆర్థిక సహాయం అందించిన్నట్లు వారు తెలిపారు. కంటి చూపు పట్ల శ్రద్ధ తీసుకోవాలని, ఆసుపత్రికి చూయించుకుని ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని మిత్రుడు పల్లె ఆంజనేయులుకు సూచించినట్లు వారు పేర్కొన్నారు. చిన్ననాటి స్నేహితుడు పడుతున్న ఇబ్బందులను తెలుసుకుని తమకు తోచినంత సహాయం చేశామని మున్ముందు కూడా తమ బ్యాచ్ మిత్ర బృందం తరఫున అవసరమైతే సహాయం చేసేందుకు కూడా సహకరిస్తామని ఈ సందర్భంగా వనపర్తి శ్రీనివాసులు, శ్యాంసుందర్ రెడ్డి, అన్మగల్ల నర్సింహులు పేర్కొన్నారు.

## 8 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత: ఎస్సై రామ్ లాల్



**మద్దూర్ మెజర్ న్యూస్ :** మండలంలో రేనివట్ల గ్రామంలో ఎమ్ డి సద్దాం అనే వ్యక్తి చుట్టుపక్కల ఇండ్ల నుండి పిడిఎస్ రైస్ తక్కువ ధరకు సేకరించి ఎక్కువ ధరకు అమ్మేందుకు తన కిరాణా షాపులో నిల్వ ఉంచినందున నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్, మద్దూర్ పోలీసుల దాడులలో 08 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి డిటి గారి పంచనామా అనంతరం,సద్దాం పై కేసు నమోదు చేయడం జరిగిందని మద్దూర్ ఎస్సై రామ్ లాల్ తెలిపారు

## మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన సేవా కేంద్రాన్ని సందర్శించారు. ప్రజల నుంచి సేకరిస్తున్న వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల నుంచి దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు పథకం లబ్ధి చేకూరని వారి కోసం, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రంలో లబ్ధిదారుల నుంచి గృహ జ్యోతి (200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్), 500 గ్యాస్ కనెక్షన్ పథకం కోసం అవసరమైన సరైన ధృవ పత్రాలతో పాటు ఇంతకు ముందు దరఖాస్తు చేసుకున్న రశీదులు పరిశీలించి లబ్ధిదారుల ప్రభుత్వం అందించే లద్ధి చేకూరేలా అవకాశాలు కల్పించాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. కలెక్టర్ మున్సిపల్ చైర్మన్ కమిషనర్లతో సమావేశమై మున్సిపల్ కార్యాలయ వివరాలను అడిగి తెలుసుకున్నారు. తొలిసారి మున్సిపల్ కమిషనర్ కార్యాలయానికి వచ్చిన కలెక్టర్‌ను మున్సిపల్ చైర్మన్ కల్పనా భాస్కర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబులు శాలువాతో సత్కరించారు.

## ప్రిలిమ్స్ క్వాలిఫై అయిన విద్యార్థులకు ఉచిత శిక్షణ

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ -1 పోస్టుల భర్తీ కొరకు ప్రిలిమ్స్ క్వాలిఫై అయిన విద్యార్థులకు టీజీ బీసీ స్టడీ సర్కిల్ హైదరాబాద్ యందు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బి.సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె. రాములు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్ -1 ప్రిలిమ్స్ క్వాలిఫై అయినా బి. సి, ఎస్. సి, ఎస్. టి, ఈ.బి.సి అభ్యర్థులు వెబ్సైట్ టిజి బిసి స్టడీ సర్సిల్ అనే వెబ్సైట్ లో ఈ నెల 10 నుండి 19 వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ఆదాయం 5 లక్షల లోపు ఉండాలని తెలిపారు. కోచింగ్ తరగతులు ఈనెల 22 నుండి ప్రారంభమై మూడు నెలల పాటు నిర్వహిస్తున్నట్లు, ప్రతినెల రూ.5000/- స్టైఫండ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. నాణ్యమైన పుస్తకాలు, బోధన సౌకర్యం ఉపయోగించుకుని బి.సి స్టడీ సర్కిల్ ద్వారా గ్రూప్-1 ఆఫీసర్స్ కావాలని కోరుతున్నట్లు డైరెక్టర్ రాములు తెలియజేశారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెం: 08546-293022 సంప్రదించాలని తెలిపారు.

## మరికల్ పోలీసుల దాడులలో 9.9 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలోని హరిజనవాడలో ఎరుకలి మొగులయ్య తండ్రి చిన్న అంజయ్య అనే వ్యక్తి చుట్టుపక్కల గ్రామస్తుల నుండి పిడిఎస్ రైస్ తక్కువ ధరకు సేకరించి ఎక్కువ ధరకు అమ్మేందుకు తన ఇంట్లో నిల్వ ఉంచినందున నమ్మదగిన సమాచారం మేరకు మరికల్ పోలీసులు దాడులు నిర్వహించి 9.9 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినారు. అనంతరం డిటి కళప్ప పంచనామ నిర్వహించిన తరువాత ఎరుకలి మొగులయ్య పై కేసు నమోదు చేయడం జరిగింది అని మరికల్ ఎస్సై మురళి తెలిపారు.

## విద్యుత్ అంతరాయం

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** 33/11కేవి కొల్లూరు సబ్ స్టేషను,33/11కేవి పోమాల సబ్ స్టేషన్ విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుంది అని ఏఈ సంతోష్ సూచించారు.గురువారం బాలానగర్ నుంచి వచ్చే 133 కేవీ సబ్‌స్టేక్టన్ లో మరమతులు ఉన్నంధున ఉదయం 10గంటల నుండి 1గంటల వరకు లైను మరమ్మత్తులు జరుగుతుంది అని కావున కొల్లూరు సబ్ స్టేషన్ పరిధిలో ఉండే గ్రామాలు కొల్లూరు.కేశరవ్ పల్లి. బాటోనిపల్లి తాండ సత్రోనిపల్లి తాండ. చౌడూరు .రంగంపల్లి. దేపల్లి. కాకర్జల్ తాండ. జంగమాయిపల్లి. మరియు పోమల్ సబ్ స్టేషన్‌పరిధిలో గ్రామాలు పోమల్. కమరం. పుటోనిపల్లి. అమ్మాపూర్. విద్యుత్ అంతరాయం ఉంటుంది.కావున విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించాలని కోరారు.

# పాఠశాలల్లో విద్యాభివృద్ధి మౌలిక వసతులపై ఎమ్మెల్యే సమీక్ష





**అచ్చంపేట మేజర్‌న్యూస్:** పాఠశాలల విద్యాభివృద్ధి మరియు మౌలిక వసతులపై బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ జిల్లా విద్యాధికారి డాక్టర్ గోవిందరాజులతో కలిసి నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణం లోని క్యాంపు కార్యాలయంలో అచ్చంపేట నియోజకవర్గం లోని ప్రాథమిక పాఠశాలలు. ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా పాఠశాలల పై ప్రధానోపాధ్యాయులు జిహెచ్ఎంలుతో మండల విద్యాధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్నటువంటి పాఠశాల లో విద్యాభివృద్ధి మరియు మౌలిక వసతులు తలపై సమీక్ష నిర్వహించారు.పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకొస్తే విద్యాభివృద్ధికి సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించే అవకాశం ఉంటుందని సూచించారు. ప్రధానంగా అదనపు గదులు టాయిలెట్లు మరియు కొత్త బిల్డింగ్లకు సంబంధించినటువంటి సమస్యలపై ఎప్పటికప్పుడు నివేదిస్తే ప్రభుత్వంతో చర్చించి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి గోవిందరాజులతోపాటు నియోజకవర్గంలోని ఆయా మండలాల మండల విద్యాధికారులు, గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల, కస్తూరిబాయి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి -ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి





**చారకొండ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. మండలంలోని జేపల్లి గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో పాటు తాజా మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాసింగ్ తో కలిసి నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంఖుస్థాపన, భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మట్లాడుతూ గ్రామపంచాయతీ నూతన భవనానికి 20 లక్షల నిధులు మంజూరు చేసినట్లు అన్నారు. త్వరగా నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ ప్రాంతాని అభివృద్ధి చేయడానికి సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక ప్రణాళికలు, రూపొందిస్తున్నట్లు, త్వరలో రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేందుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 లోపు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో యువజన రాష్ట్ర నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండె వెంకట్ గౌడ్, కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కూమార్ రెడ్డి, మండల అధ్యక్షులు జమ్మికింది బాలరాం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాంబయ్య గౌడ్, బాలరాజు, సంజీవ్ యాదవ్, బాలమియా ,నూరు పాల్ జైపాల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి గ్రామానికి హెల్త్ సెంటర్‌ను పునరుద్ధరించండి



**బాలానగర్ మేజర్‌న్యూస్ :** బాలానగర్ మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామంలో గతంలో ఏర్పాటుచేసిన హెల్త్ సెంటర్ ను తిరిగి పునరుద్ధరించాలని బాలానగర్ వైద్య అధికారులకు లిఖిత పూర్వకంగా వినతిపత్రం అందజేసినట్లు తిరుమలగిరి గ్రామస్తులు హన్మంతు నాయక్, మోహన్ నాయక్‌లు తెలిపారు. గతంలో ప్రభుత్వం తిరుమలగిరి గ్రామానికి హెల్త్ సెంటర్ మంజూరు చేయడం జరిగిందని అయితే అనివార్య కారణాల వల్ల ఆ హెల్త్ సెంటర్ ను ఈద్గన్ పల్లి గ్రామానికి మార్చడం జరిగిందని పేర్కొన్నారు. అయితే అక్కడి సెంటర్ ను కూడా రాజాపూర్ మండల కేంద్రంలోని హెల్త్ సెంటర్కు అటాచ్ చేయడం కోసం ప్రకటన చేస్తున్నారని వారి దృష్టికి తెచ్చినట్లు వెల్లడించారు. అయితే తిరుమలగిరి గ్రామంలో జనాభా దృష్ట్యా హెల్త్ సెంటర్ను పునరుద్ధరించి గ్రామస్తుల ఆరోగ్యానికి కాపాడాలని సూచించినట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.ల

## గ్రామ రెవెన్యూ పునర్వ్యవస్థీకరణకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

### - అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** టీవీఆర్ఓ డబ్ల్యూ ఏ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రోజు అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడుని కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రామ రెవిన్యూ పునర్వ్యవస్థీకరణకు తమవంతుగా అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మాకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే దృష్టికి వారు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గంలోని ఉన్న గ్రామ రెవెన్యూ పునర్వ్యవస్థీకరణ కి తనవంతుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రెవిన్యూ మంత్రి తో మాట్లాడి తప్పకుండా న్యాయం చేస్తానని వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధికారులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757